కర్నూలు | నంద్యాల
వార్త
3 జూలై, 2024 బుధవారం పేజీలు 4


# టీచ్ టూల్స్ పై.. ఉపాధ్యాయులకు శిక్షణ



కర్నూలు, జూలై 2, ప్రభాతవార్త : విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్ష కోర్స్ డైరెక్టర్ షేక్ రఫీ తెలిపారు. పెద్దపాడు లోని ఏపీ మోడల్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సాల్ట్ ప్రోగ్రాంలో భాగంగా టీచ్ టూల్స్ పై శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణ కార్యక్రమం ఈనెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు 9 రోజులు పాటు జరుగుతుందన్నారు. శిక్షణకు రాష్ట్ర పరిశీలకులుగా శారదా దేవి వచ్చారన్నారు. శిక్షణలో బోధనకు సంబంధించి మెరుగైన పద్ధతులతో పాటు అవసరమైన టూల్స్‌పై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ ప్రత్యేక శిక్షణతో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా పాఠాలు బోధించవచ్చని తెలిపారు. కల్లూరు ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహిస్తున్న శిక్షణలో సి.బెళగల్. గూడూరు. కల్లూరు, కోడుమూరు, క్రిష్ణగిరి, కర్నూలు, ఓర్వకల్లు మరియు వెల్దుర్తి మండలాలను ఎంపిక చేయబడిన ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణ అనంతరం పరీక్షలలో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. తద్వారా ఎనిమిది మండలాల పరిధిలో 188 మంది టీచ్ అబ్జర్వర్స్‌గా తయారవుతారు. కార్యక్రమానికి ప్రవీణ్ కుమార్, మహబూబ్ బాషా, బాల తిమ్మారెడ్డి తదితరులు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

# న్యాయ వ్యవస్థలో.. కొత్తరూపు..!

- కొత్త నేర చట్టాలు అమలు..
- ఐపీసీ స్థానంలో భారత న్యాయ సంహిత(బిఎన్ఎస్)..
- సీసీపి స్థానంలో భారతీయనాగరిక సురక్ష(బిఎన్ఎస్)..
- ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ సాక్ష్య ఆదానీయం(బిఎస్ఎ)..
- బ్రిటీష్ కాలం నాటి చట్టాల సవరింపు..
- 3 క్రిమినల్ చట్టాల్లో మార్పులు..
- ఆందోళనలో న్యాయవాదులు..



"మారుతున్న కాలానుగుణంగా చట్టాల్లో మార్పులు తీసుకురావడం అనివార్యంగా మారుతోంది.. ఇంకా భారతదేశంలోబ్రిటీష్ కాలం నాటి చట్టాలే అమలవుతున్నాయి..న్యాయ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి, మార్పులు చేయాలన్న సదుద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం నేరాలను నిరోధించడానికి ఉద్దేశించిన మూడు నేర న్యాయ చట్టాలను అమలు చేయడం జరిగింది..నూతన చట్టాలుసామాన్య ప్రజలకు లాభమా.. నష్టమా.. అనే కోణంలో న్యాయ కోవిధులు చర్చలు జరుపుతున్నారు..కాగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం చట్టాల సవరణకు శ్రీకారం చుట్టింది.. ముందుగా మూడు క్రిమినల్ చట్టాలను మారుస్తూ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది..అయితే ప్రజలు ఇప్పటికే విశ్వాసాన్ని కోల్పోతున్న నేర, న్యాయ వ్యవస్థ మీద, చట్టాలు అమలు చేయటం వలన ఏ విధమైనసామాజిక పరిణామాలకు దారి తీస్తుందో చూడాల్సిన అవసరం ఉందని పలువురు న్యాయ నిపుణులు అంటున్నారు"..

కోసిగి, జూలై 2, ప్రభాతవార్త
ఇప్పటి వరకు న్యాయ వ్యవస్థలో ఉన్న ఐపిసి ఇండియన్ పీనల్ కోడ్‌ను, భారతీయ న్యాయ సంహితగా, సిఆర్‌పిసి కోడ్ ఆఫ్‌క్రిమినల్ ప్రొసీజర్‌ను, భారతీయ నాగరిక సురక్షగా, ఇండియన్ ఎవిడెన్స యాక్ట్‌గా ఉన్న దానిని భారతీయ సాక్ష్య ఆదానీయంగామార్పులు చేస్తూ పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం చట్టం చేసింది.. దీనిపై గత కొంత కాలంగా ప్రభుత్వం చర్చలు కూడా జరిపింది.. ప్రధానంగా 'ఇండియన్' అనే పదాన్ని తొలగించి దాని స్థానంలో 'భారతీయ' అనే పదాన్ని వినియోగించడం జరిగింది..నూతన చట్టాలపై పలువురు న్యాయ నిపుణులు విభిన్న కోణాలల్లో దేశ వ్యాప్తంగా చర్చలు జరుపుతున్నారు..భారత ప్రభుత్వం కేంద్ర న్యాయ వ్యవస్థలో నూతనంగా ప్రవేశపెట్టిన మూడు చట్టాలు ఈ నెల ఒకటో తేదీ నుండే దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చాయి..

• వివరాలు 2లో

# మంత్రికి.. కౌంటర్..?

- పెద్దాసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలని.. సూచించిన మంత్రి భరత్
- మాయాబజార్ కాదు.. ఒక్కరోజులో సమస్యలు.. పరిష్కారం కావని కౌంటర్
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కౌంటర్ మెసేజ్
- ముక్కున వేలేసుకుంటున్న ఉన్నతాధికారులు
- ఈ విషయంపై ప్రభుత్వ స్పందనపై ఆసక్తి



ఫైల్ ఫోటో

కర్నూలు, ప్రభాతవార్త : జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి టీజీ.భరత్ సూచనలపై కౌంటర్ ఇచ్చారు. ఆ కౌంటర్ సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పెద్దాసుపత్రిలో ఉనన్ర సమస్యల పరిష్కారానికి సంబంధించి మంత్రి సూచించిన సూచనలు పాటించకుండా... ఇదేమైనా మాయాబజారా.. ఒక్కరోజులో సమస్యలు పరిష్కారం కావటానికి... అంటూ మేసేజ్. రాష్ట్ర మంత్రి అసహనం వ్యక్తం చేయడమే చాలా పెద్ద విషయం... అలాంటిది ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ కౌంటర్‌లు వేయడం దురదృష్టకరం. ఇదెక్కడి విడ్డూరం అంటూ ఉన్నతాధికారుల ముక్కున వేలేసుకుంటున్నారు. ఇదేనా మంత్రికి ఇచ్చే మర్యాద అంటూ జిల్లా ప్రజలలో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

కర్నూలు సర్వజన వైద్యశాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన తనిఖీలో ఆసుపత్రి పర్యవేక్షణ లోపాలను గుర్తించాడు. ఎన్నో సమస్యలపై ఆయన అసహనం వ్యక్తం చేశాడు. అధికారులు చెప్పిన సమాధానాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలంటూ అక్కడికక్కడే ఆదేశించారు. ఆయన ఆదేశాలు ఆచరణలో పెట్టాల్సిన అధికారులు చిన్నచిన్న పనులతో మాత్రమే సరిపెడుతూ.. పెద్ద పనులకు బడ్జెట్ లేదు.. సిబ్బంది లేరు.. పరిస్థితులు అనుకూలించవు.. అంటూ మీన వేషాలు లెక్కిస్తున్నారు. అంతకుమించి ఆసుపత్రిలో ఉన్న సమస్యలను తాము ఎన్నో పరిష్కరించామని... అంతకు మించి సమస్యలు పరిష్కారం కావాలంటే.. ఇది ఏమైనా మాయాబజార్ సినిమానా అంటూ ప్రశ్నిస్తూ... ఒక్కరోజులో సమస్యలు పరిష్కారం కావని చెబుతున్నారు. ఈ కౌంటర్ సమాధానం ఎవరు చెప్పారు అనే విషయంపై స్పష్టత లేనప్పటికీ... సదరు కౌంటర్ మెసేజ్‌ను వాట్స్అప్ గ్రూప్‌లలో ఆసుపత్రి పర్యవేక్షక అధికారి పోస్ట్ చేశాడు. సదరు పోస్ట్ ఆయన పెట్టాడా.. ఫార్వర్డు చేశాడా అనే విషయం పక్కన పెడితే.. ఆ పోస్టును వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేయడం వివాదాస్పదమైంది. అంతకుమించి మంత్రి సూచనలపై ఆయన స్పందన అర్థమవుతుంది.

• వివరాలు 2లో




## పింఛన్‌ల పంపిణీపై.. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం..!

- మొదటిరోజు పంపిణీ చేయని వైనం
- అధికారుల ఆదేశాలతో రెండవరోజు పంపిణీ

బూదూరు(మంత్రాలయం), జూలై 2, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రస్తుత టిడిపి ప్రభుత్వం పింఛన్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈనెల మొదటిరోజే అందరికీ పింఛన్‌లు పంపిణీ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే మండల పరిధిలోని బూదూరు గ్రామానికి చెందిన పంచాయతీకార్యదర్శి పింఛన్‌ల పంపిణీలో నిర్లక్ష్యం వహించారు. సుమారు 34 మందికి పింఛన్‌లు పంపిణీ చేయాలని పంచాయతీ కార్యదర్శికి ప్రభుత్వం నగదు అందజేసింది. అయితే పంచాయతీ కార్యదర్శి తనఫోన్‌ను అందుబాటులో ఉంచకుండా ఎక్కడికో వెళ్ళిపోయాడు. తద్వారా మొదటిరోజు 34 మందికి పింఛన్ నగదును పంపిణీ చేయలేదు. మాకు పింఛన్ పంపిణీ చేయలేదంటూ లబ్దిదారులు ఎంపిడిఓ మునెప్పకు ఫిర్యాదు చేశారు. ఎలాగోలా పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించి రెండవరోజు అనగా మంగళవారం పింఛన్ నగదును పంపిణీ చేశారు. తన విధులపట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపిడిఓ మునెప్పను ప్రభాతవార్త వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి మొదటిరోజు పింఛన్ పంపిణీ చేయలేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. రెండవరోజు లబ్దిదారులకు పింఛన్ నగదును పంపిణీ చేసినట్లు తెలిపారు.

## అంగరంగ వైభవంగా.. అమ్మవార్ల వార్షికోత్సవం



మిడుతూరు, జూలై02, ప్రభాతవార్త; మండలకేంద్రమైన మిడుతూరులోని శ్రీ వాసవీ మాత 5వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూమా కృష్ణమోహన్ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా జరిగాయి. ఉదయం శ్రీ వాసవీ ఆత ఆలయం లో శ్రీ కన్యకాపరమేశ్వరికి భక్తిశ్రద్ధలతో అభిషేకం చేయగా, హోమం కార్యక్రమం కూడా చేపట్టారు. అలాగే సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి విగ్రహాలకు, వినాయక, కుమారస్వామి, పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలకు పురోహితులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం మిడుతూరు గ్రామ సమీపంలో వెలిసిన గ్రామదేవతలు శ్రీ గజ్జలపాపమ్మ, శ్రీ వసుదేవమ్మ, శ్రీ రాములమ్మ, శ్రీ లక్ష్మమ్మలకు మూడో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయగా, దేవతామూర్తుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఈ పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం పురోహితులు గిరిధరశర్మకు, ఏపీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ రమేష్లను శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా శ్రీవాసవీ దేవాలయంలో రాత్రి భజన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రంలో దొంతు కృష్ణమూర్తి, సత్యమయ్య, రోశయ్య, పరమయ్య, కటకం వెంకటేశ్వర్లు, కాశీ విశ్వనాథ్, మొలక సీమ పుల్లారెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో.. ప్రతి విద్యార్థి పాస్ కావాలి

: మెగా డీఎస్సీ నిర్వహణలో ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదు
: విద్యార్థుల డ్రాపౌట్‌లు కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
: విద్యాశాఖపై జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సమీక్ష



కర్నూలు, జూలై 2, ప్రభాతవార్త : జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి పాస్ అయ్యే విధంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ, సమగ్ర శిక్ష అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం 62 శాతం మాత్రమే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం ప్రతి విద్యార్థి పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ జిల్లా మన జిల్లా, ఈ పిల్లలు మన పిల్లలు అనుకొని ఉపాధ్యాయులు, ఎంఈఓలు, హెడ్మాస్టర్లు పిల్లలందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రెసిడెన్షియల్ స్కూల్స్, బీసీ వెల్ఫేర్ స్కూల్స్ లో ఉత్తీర్ణతా శాతం బాగుందని, అలాగే జిల్లా పరిషత్, మునిసిపల్ హై స్కూల్స్ లో ఎందుకు తక్కువ ఉత్తీర్ణత వచ్చిందని విశ్లేషణ చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి పాస్ కావాలని సవాల్ గా తీసుకొని ఆ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం మండలం, డివిజన్, జిల్లా వారీగా ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం మెగా డీఎస్సీ ద్వారా కూడా ఉద్యోగ ఉపాధ్యాయుల నియామకం కానున్నందున ఈ లక్ష్యాన్ని సులభంగా సాధించవచ్చని సూచించారు.. అప్పటివరకు ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్మెంట్ లో నియమించడం గాని, ట్యూటర్లను పెట్టడం గాని లేదా వర్చువల్ గా ఇక్కడి నుండే బోధన జరిగే విధంగా కానీ చర్యలు తీసుకోవాలని డీఈవో శామ్యూల్ ను కలెక్టర్ ఆదేశించారు. మెగా డీఎస్సీ నిర్వహణలో ఒక్క ఫిర్యాదు కూడా రాకూడదని, ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే అన్ని జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులు ఎక్కువగా 2645 పోస్టులను నోటిఫై చేయడం జరిగినందున, ఈ ప్రక్రియను ఎన్నికల నిర్వహణలాగా పకడ్బందీగా ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు డ్రాపౌట్‌లు కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గత సంవత్సరం పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో రీఅడ్మిషన్ ఇచ్చి వారు ఉత్తీర్ణత అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్క విద్యార్థి కూడా పాఠశాల, వసతి గృహాల్లో సీటు దొరకలేదని బాధపడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.. విద్యార్థులకు అందవలసిన కిట్లపై రివ్యూ చేస్తూ వచ్చిన కిట్స్ అన్ని విద్యార్థులకు అందజేయడం జరిగిందా అని అధికారులతో ఆరా తీశారు.. వారం లోపు విద్యార్థులందరికీ కిట్స్ పంపిణీ చేయాలని సూచించారు..కెజిబివి పాఠశాలల్లో విద్యార్థులకు అనువుగా వసతి గృహాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాహక్కు చట్టం ద్వారా 25% పేద విద్యార్థులకు ఇచ్చే సీట్ల లో, 979 మంది ఇంకా చేరలేదని, వారు చేరనట్లయితే ఆ సీట్లలో మిగిలిన వారిని చేర్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్, అసిస్టెంట్ డైరెక్టర్, పాల్ శామ్యూల్, సమగ్ర శిక్ష ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా కలెక్టరుగా.. రాజకుమారి



నంద్యాల, జూలై 2,ప్రభాతవార్తప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా బారీగా కలెక్టర్లను బదలీ చేస్తు ప్రభుత ్వం ఉత్తర్వులు జారీ చేసింది అందులో బాగంగా ఎన్నికల సమయంలో అన్ని జిల్లాకు వచ్చిన కలెక్టర్లను అందరినీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బదలీ చేశారు. నంద్యాల జిల్లాకు ఎన్నికల సమయంలో వచ్చిన కలెక్టరు బదలీ చేశారుఈయనకు ఎక్కడ పోస్టింగు ఇవ్వలేదు. నంద్యాలకు రాజకుమాని కలెక్టరుగా నియమిస్తు ఉత్వర్వులు జారీ చేశారు. ఈమె 2016 బ్యాచీకి చెందిన ఐఎయస్ అదికారి.ప్రస్తుతమయుఏ ఈమె గుంటూరు జేసిగా ఉన్నారు. రాష్ట్ర వాప్తంగా 12 మంది కలెక్టర్లను మారుస్తు ఉత్తరువ్లఉ జారీ చేశారు.

## ప్రజాసేవకు ఉపయోగించే వాహనాలు కండిషన్‌గా ఉంచాలి

- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



నంద్యాల క్రైం, జూలై 2, ప్రభాతవార్తః నంద్యాల జిల్లాలో వివిధ ప్రజాసేవలకు వినియోగించే పోలీస్ వాహనాలను మంచి కండిషన్‌లో ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఏదురుగా గ్రౌండ్‌లో పట్టణంలో వున్న అన్ని పోలీస స్టేషన్లకు ఇచ్చిన పోలీస్‌వాహనాలను, బ్లూకోర్స్ వాహనాలను వాటి నిర్వహణ పరిశీలించారు. అనంతరం వాహనాల పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వాహనాలు ఎల్లప్పుడు పరిశుభ్రంగా కండిషన్‌గా ఉంచుకోవాలని సూచించారు. వాహనాలకు పెయింటింగ్, పోలీస్ స్టిక్కర్స్, అత్యవసర హరన్ మొదలగునవి సక్రమంగా అమర్చుకోవాలని రిపేరు వస్తే వెంటనే చేయించుకోవాలని సూచించారు. క్లీనింగ్, సర్వీసింగ్, ఇంజన్ అయిల్ మార్చడం మొదలైన వాటి పట్ల సదరు వాహనాలను ఉపయోగిస్తు డ్రైవర్లు సంబంధిత పోలీస్ అధికారులు శ్రద్ద వహించాలని తెలిపారు. పోలీస్ అధికారుల అధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా చూసుకొని ప్రజలకు సేవలు అందించాలని అధికారులకు, సిబ్బందిని అదేశిచారు. పోలీస్ వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తు ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికనుఎప్పటి కప్పుడు సమర్పించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మోటర్ వెహికల్ విభాగ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ నరసింహులు, చలపతి, సిఐ మంజునాథ్‌రెడ్డి, సురేష్, సిఐ సూర్యమౌలి, సబ్ ఇన్‌స్పెక్టర్ నవీన్ బ్లూకోర్సు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి



చాగలమర్రి, జూలై 2, ప్రభాతవార్త: ఎన్నికల ముందు పింఛన్ డబ్బులు పెంచి ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆ హామీని నిలబెట్టుకోవడం జరిగిందని ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలోని నాగులకట్ట, గుంతపాలెం కాలనీల్లో వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన లబ్దిదారులందరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ కింద ఇచ్చిన హామీ ప్రకారం ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు రూ.3వేలు అదనంగా రూ.4వేలు జతచేసి రూ.7వేలు అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదవీ ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి వాటి పై సంతకాలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో రాక్షస పాలనపోయి ప్రజా పాలన వచ్చిందని అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ కార్యకర్త మహమ్మద్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్‌బాషా, మైనార్టీ జిల్లా నాయకులు కొలిమి ఉసేన్‌వలి, కొలిమి షరీఫ్, నంద్యాల జిల్లా బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్ల నాగరాజు యాదవ్, నాదిండ్ల బాబయ్య, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, అనిఫ్, సున్నీ, నాగూర్, మగ్బుల్, చాంద్‌బాషా, ఇంతియాజ్, జెట్టి నాగరాజు, సుబ్బారావు, బీబీ, ఆకుల ఇర్షాద్, నూర్‌బాషా, గుత్తి నరసింహులు, వెంకటసుబ్బారావు, ఆవుల ప్రతాప్, మురళీకృష్ణ, గఫార్, అజీమ్, తహసీల్దార్ వెంకటరమణమ్మ, ఎంపిడివో సూర్యనారాయణరెడ్డి, ఏవో రంగనేతాజీ, ఏఈలు కొండారెడ్డి, షాజహాన్, ఎంఈవోలు అనురాధ, న్యాంతుల్లా, మండల వైద్యాధికారి అంజలి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుశీలమ్మ, ఈవో ప్రకాశం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు వెళ్లి..

- కిడ్నివ్యాధి గ్రస్థునికి పెన్షన్ అందించిన సచివాలయ ఉద్యోగి

పాములపాడు, జూలై 2, ప్రభాతవార్తః మండలంలోని చెలిమిల్ల గ్రామానికి చెందిన జగపతి గత కొంత కాలంగా కిడ్నివ్యాధితో బాధపడుతూ చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు. కర్నూలు అసుపత్రిలోనే చికిత్స పొందుతుండగా అదే గ్రామానికి చెందిన సచివాలయ ఉద్యోగి హెల్త్ సెక్రెటరీ చేత అక్కడికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేశారు. లబ్దిదారుడు జగపతి సచివాలయ ఉద్యోగి స్వేతను అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక భద్రత పెన్షన్‌లను పెంచడం హార్షణీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యూత్ నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.



# న్యాయ వ్యవస్థలో.. కొత్తరూపు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నేరశిక్ష సంహిత కొత్తగా 20 రకాల నేరాలను సృష్టించింది అంటున్నారు.. 33 రకాల నేరాలకు జైలు శిక్షలనుపెంచిందని స్పష్టం చేస్తున్నారు.. 23 రకాల నేరాలకు కనిష్ట శిక్షను ఖరారు చేసిందని నిపుణులు పేర్కొంటున్నారు.. న్యాయ వ్యవస్థకుఈ చట్టాల విషయంలో ఉండే విచక్షణాధికారాన్ని, నేరశిక్ష సంహిత తొలగించిందని కొందరు న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు.నేరాలకు సామాజిక, ఆర్థిక మూలాలు ఉంటాయని, గుర్తింపు వల్ల న్యాయస్థానాలకు ఈ అధికారాలు ఇవ్వబడినట్లు తెలుస్తోంది..ఈ చట్టం కొన్ని చిన్న నేరాలకు సామాజిక సేవ లాంటి, శిక్షలను ప్రతిపాదించినంత మాత్రాన దానికి ఉన్న కఠిన స్వభావం మరుగున పడిపోదని అంటున్నారు..

**ఎఫ్ఐఆర్ నమోదు గురించి:** నూతన చట్టాలు పరిశోధన, విచారణ విషయంలో బాధితుల ఫిర్యాదు మేరకు మొదట ఎఫ్ఐఆర్ నమోదు కావాలనేది గత చట్టాలుచెబుతున్నాయి.. అయితే కొత్త చట్టం ప్రకారం నేర సురక్ష సంహితలో ప్రాథమిక పరిశీలన తర్వాత మాత్రమే ఎఫ్ఐఆర్నమోదు చేయాలని నిర్ధేశించినట్లు తెలుస్తోంది.. ఇది సగటు పౌరుడు ఆర్టికల్ 21, ఆర్టికల్ 226కు విరుద్ధమని కొందరి న్యాయ వాదులు అభిప్రాయపడుతున్నారు.. పోలీసు వ్యవస్థకు అవకాశాలు ఎక్కువ ఇస్తున్నట్లుగా భావిస్తున్నారు.. దీనిపై అధికారదుర్వినియోగం జరుగుతుందని అనుమానిస్తున్నారు.. ముఖ్యంగా కేసుల పేరుమీద హక్కుల అణిచివేత జరుగుతుందని, ఇప్పుడుఉప చట్టంలోని అనేక సెక్షన్‌లను నేర న్యాయపరిధిలో చేర్చారని, దీనిపై లోతైన చర్చ జరగాలని న్యాయవాదులు పేర్కొంటున్నారు.. న్యాయ వ్యవస్థలో చట్టబద్ధ పాలనపట్ల, రాజ్యాంగ స్ఫూర్తి పట్ల విశ్వాసం ఉన్నవారు ఆచరణలో, ఈ చట్టాల పురోగతి వాస్తవపరిస్థితులు సామాన్యులకు, కక్షిదారులకు ఉపయోగపడేలా మలుచుకోవావలసిన అవసరం ఉంది..దేశంలో ఏడాదికి సుమారు60 లక్షల మంది నిందితులను పోలీసులు నిర్బందిస్తారు.. అందులో 10 లక్షల మందికి మాత్రమే న్యాయ స్థానాలు శిక్షలువిధిస్తాయి..మరో 10 లక్షల మంది నిర్ధోషులుగా విడుదల చేస్తారు.. వీరిలో చాలామంది 2 నుంచి 3 నెలలు జైలులో మగ్గిన తర్వాతేనిర్ధోషులుగా బయటపడతారు.. మిగిలిన 40 లక్షల కేసులలో నిందితులు ఒక ఏడాది నుండి 20 ఏళ్ల వరరకు తమ ఆర్థిక సామాజికస్థోమతను బట్టి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉంటారు.. ఇలాంటి పరిస్థితి నుండి సామాన్య ప్రజానీకానికి తక్షణ న్యాయంజరగటానికి నూతన చట్టాలు దోహదపడతాయని కొందరు న్యాయనిపుణులు భావిస్తున్నారు..

**బ్రిటిష్ కాలం నాటి చట్టాలే:** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఇంకా బ్రిటిష్ కాలం నుంచి అమలులో ఉన్న చట్టాలే అమలుల్లోఉన్నాయి.. మహిళల పట్ల పెరుగుతున్న అరాచకాలు, అకృత్యాలు, ఆగడాలు, అత్యాచారాలను అదుపు చేసే ఏకైక లక్ష్యంతోమూడు క్రిమినల్ చట్టాలను కేంద్ర ప్రభుత్వం సవరించింది..ఈ కొత్త చట్టాలు 2024 జూలై నెల 1వ తేది నుండే అమల్లోకి వచ్చాయి.. 2023 డిసెంబరు 12న కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో సవరించిన మూడు క్రిమినల్ చట్టాలను ప్రవేశ పెట్టింది..ఇండియన్ పీనల్ కోడ్, ఇండియన్ సివిల్ ప్రొటెక్షన్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, ఈ బిల్లులను 2023 డిసెంబరు 20నలోకసభ ఆమోదించగా దానిని డిసెంబరు 21న రాజ్యసభ ఆమోదించింది.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టినబిల్లులను రాజ్యసభలో వాయిస్ ఓటింగ్ ద్వారా ఆమోదించారు. డిసెంబరు 25, 2023న రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాతబిల్లులు చట్టంగా మారాయి.. అయితే చట్టాలను జూలై 1, 2024 నుంచి అమలు చేసారు..దీంతో ఈ మూడు చట్టాలు దేశవ్యాప్తంగా ఈ నెల 1వ తేది నుండి అమలల్లోకి వచ్చింది..




**ఈ మూడు చట్టల సవరణపై న్యాయవాదుల ఆందోళన:** కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నూతన చట్టాలపై కర్నూలు జిల్లా బార్ అసోషియేషన్ కోర్టు ముందు నిరసన చేసారు..అమాయకులు ఇబ్బంది పడుతారు: చంద్రుడు, మాజీ సెక్రటరి బార్ అసోసియేషన్, కర్నూలు..మూడు చట్టాలను పలకడానికే ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన క్రిమినల్ చట్టాలునేరంతో సంబంధం లేని అమాయక ప్రజలకు, వారి పరువు, మర్యాదలు దెబ్బతీసే విధంగా ఉన్నాయి..ఈ చట్టాలను మరింత అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది.. దీనిపై న్యాయ నిపుణులతో చర్చలు జరపవలసిన అవసరం ఉంది..ప్రజా వ్యతిరేక చట్టాలు:ప్రభాకర్, న్యాయవాది, బార్ అసోసియేషన్ కర్నూలు..ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష, భారతీయ సాక్ష్య ఆదనీయం, చట్టాలుప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి.. వీటిని వాయిదా వేయాల్సి ఉంది.. అంతేకాక దీనిపై పూర్తిస్థాయిలో చర్చలు జరపాలి.. న్యాయనిపుణులు, న్యాయ కోవిదుల ప్రవేయంతో చట్టాలు రూపొందించాలి.. ముఖ్యంగా పాలక మండలాలతో చట్టాలు చేయటం తగదు..మహిళలు, చిన్నారులపై నేరాలుపై శిక్షలు కఠినం: రాజేష్ న్యాయవాది, బార్ అసోసియేషన్ కర్నూలు..మహిలలు, చిన్నారులపై నేరాలు చేసిన వారికి కఠిన శిక్షలు విధించేలా నూతన న్యాయ చట్టాలు ఉన్నాయి.. ఇలాంటి విషయాలలోఈ చటాలను స్వాగతించరాదు.. మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధులలో బాధపడుతున్న వారు, 15 ఏళ్లలోపు చిన్నా రులు, 60 ఏళ్లకు మించి వయసు ఉన్నవారు పోలీసు స్టేషన్‌కు వెళ్లనవసరం లేదు.. తాము ఉన్నచోట నుండే పోలీసుల సాయం పొందవచ్చు.. నూతన చట్టాలు ఆచరణలో మరింత చర్చలు జరగాలి..







# అవ్వ,తాతల కళ్లల్లో ఆనంద భాష్పాలను చూస్తున్నాం..!

– వీరశైవ లింగాయత్ టిడిపి రాష్ట్ర సభ్యులు కౌశిక్ కుమార్



**తుగ్గలి,జూలై 2,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు భాధ్యతలు చేపట్టిన మొదటి నెలలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.7వేలు పెన్షన్ అవ్వ,తాతలకు ఇవ్వడంతో వారి కళ్లల్లో ఆనంద భాష్పాలను చూస్తున్నామని వీరశైవ లింగాయత్ టిడిపి రాష్ట్ర సభ్యులు బాదాడ కౌశిక్ కుమార్ అన్నారు. గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటస్వామి,మాజీ ఎంపిపి చంద్రన్నలతో కలిసి బాదాడ కౌశిక్ కుమార్‌లు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ కానుకను సచివాలయ సిబ్బందితో కలిసి లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా బాదాడ కౌశిక్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా పెంచిన పెన్షన్ సొమ్ము ఈ ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి వర్తింప చేస్తుండడంతో ప్రతిఒక్కరికి 3నెలలు అదనపు సొము ్మతో కలిపి 3నెలలకు రూ.3వేలు,పెరిగిన రూ.4వేలతో కలిపి ఒకేసారి రూ.7వేలు పెన్షన్ అందించిన ఘనత సిఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ,సచివాలయ సిబ్బంది,స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలి

**బేతంచెర్ల, జూలై 2, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 4వ తేదిన నిర్వహించే దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించి వ్యాపారంలో సరుకులాగా విద్యను మార్చేశాయన్నారు. దీంతో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తి విద్యా కోర్సులైన న్యాయవిద్య, వైద్యవిద్య వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు లక్షల రూపాయలు వెచి ్చంచలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరన్నారు. మరోవైపు దేశవా ్యప్తంగా కుదిపేస్తున్న నీట్ పరీక్షలు కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, పేపర్ లీక్‌కు కారణమైన ఎన్‌టీఏ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. విద్యా సంస్థలు బంద్‌ను పాటించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శులు ప్రదీప్, భాస్కర్‌లతోపాటు ముఖ్య నాయకులు మనోహర్, ఇషాక్, మధుకృష్ణ, సాయి, వెంకట సుభాష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కెవిఆర్‌కు స్టార్ కళాశాల హోదా

**కర్నూలు విద్య, జూలై 2, ప్రభాతవార్త:** స్థానిక కెవిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల కర్నూలు డిపార్టుమెంట్ అఫ్ బయో టెక్నాలజీ (డిబిటి) గవర్నమెంట్ అఫ్ ఇండియా న్యూఢిల్లీ వారిచే స్టార్ కళాశాలగా ఎంపిక కాబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.వివిఎస్ కుమార్ తెలిపారు. ఈపథకం ద్వారా బాటనీ, జ్యులాజి, ఫిజిక్స్, కెమిస్ట్రి, బయోకెమిస్ట్రి, బయోటెక్నాలజీ విభాగాలకు కావాల్సిన కొత్త పరికరాలు కొనుగోలు చేసే వీలు ఏర్పడింది. నూతనంగా వర్కుషాపు, సెమినార్, ఫీల్డ్ విజిట్స్ నిర్వహించడానికి వీలుకలిగింది. నిపుణులైన వివిధ విశ్వవిద్యాలయాల అధ్యాపకులచే విద్యార్థులకు శిక్షణ ఇచ్చే అవకాశం కూడ ఉంటుందని ఇది కళాశాల అభివృద్ధికి, విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్యావకాశాలను అందించడానికి సహకరిస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈకార్యక్రమాలన్ని నిర్వహించడానికి డిబిటి వారు వరుసుగా మూడు సంవత ్సరాలు తగిన నిధులు మంజూరు చేస్తారని కూడ తెలియజేశారు. ఈస్టార్ కళాశాల హోదాకు డా.మైకెల్‌డేవిడ్ లెక్షరర్ బాటనీ వారు కో ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డా.బి దేవకారాణికి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా క్లస్టర్ విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ ఆచార్య డివిఆర్, సాయి గోపాల్, రిజిస్టర్ ఆచార ్య డి శ్రీనివాసులు కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులను అభినందించారు.

# మంత్రికి కౌంటర్...?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఆస్పత్రిలో విద్యుత్ సమస్యలు రావడానికి కారణం ఏమిటని మంత్రి అధికారులను ప్రశ్నించాడు. ఎలక్ట్రికల్ వైర్లను ఎలుకలు కొరుకుతున్నాయని అక్కడి సిబ్బంది తెలిపారు. సమస్యల వెంటనే పరిష్కరించాలని రోగుల ప్రాణాలతో చెలగాటమాడవద్దని మంత్రి చెప్పారు. ఆయన చెప్పిన తర్వాత రోజు సదరు కరెంటు సమస్య పరిష్కరించాలంటే... తక్షణమే పది లక్షల రూపాయలు ఖర్చుకు కావాలని... అండర్ గ్రౌండ్ వైరింగ్ సిస్టం బాగు చేయాలంటే రూ.80 లక్షలు కావాలని... అన్నింటిని మించి కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగులు కావాలని చెబుతూ ఆసుపత్రి వాట్సాప్ గ్రూప్ లో పెట్టిన మెసేజ్ లో పేర్కొన్నారు. అసలా మెసేజ్ ఆసుపత్రి గ్రూపులో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో ఎవరికీ అర్థం కావడం లేదు. మంత్రి చెప్పిన విషయాలపై సూపరింటెండెంట్, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు, ఇతర అధికారులు ఆస్పత్రిలో రౌండ్స్ వేశారని.. అందులో ఈ సమస్యల గుర్తించామంటూ మెసేజ్ పెట్టారు. సాధారణంగా ఒక మంత్రి పరిశీలించి ఈ సమస్యలు ఉన్నాయి.. వీటిని పరిష్కరించండి అని సూచిస్తే.. సదరు సమస్యలను తాత్కాలికంగా పరిష్కరించి.. శాశ్వత పరిష్కారానికి అవసరమైన నివేదికలను జిల్లా కలెక్టర్కు లేదా రాష్ట్ర అధికారులకు పంపిస్తారు. కానీ ఇక్కడ సదరు సమస్యలను వాట్సప్ గ్రూపులో పెట్టి మంత్రి సూచించిన సమస్యలు పరిష్కరించాలంటే ఇంత ఖర్చవుతుంది అంటూ ఆస్పత్రి వర్గాలకు తెలిపినట్లుగా ఉంది. ఇది ఎంతవరకు సబబు అని కొందరు వైద్య ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

సుదీర్ఘమైన వివరాలతో రెండు మేసేజ్‌లు వాట్సప్‌లో పోస్ట్ చేశారు. అందులో ప్రస్తుత ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రభాకర్ రెడ్డి ఆస్పత్రిలో సుమారు 19 రకాల సమస్యలపై చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించారని, ఆసుపత్రి అభివృద్ధికి ఎంతో చేశారని వివరించారు. అక్కడి వరకు బాగానే ఉంది. ఆ తర్వాత ఇదేం మాయాబజార్ కాదు... ఒక్కరోజులో సమస్యలు పరిష్కారం కావు... ఎంతో బడ్జెట్ కావాలి... సిబ్బంది కావాలి... అనే మెసేజ్ పెట్టారు. ఈ మెసేజ్ కేవలం మంత్రి ఆకస్మిక తనిఖీని ఉద్దేశించి పెట్టినట్లుగా ఉందని ఆసుపత్రి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఇలాంటి మెసేజ్‌లతో మంత్రి ప్రతిష్టకు భంగం కలిగించడం సబబు కాదనే వాదన వినిపిస్తుంది. ఈ విషయంపై జిల్లా యంత్రాంగమే కాక రాష్ట్ర యంత్రాంగం సైతం స్పందించి తగిన చర్యలు తీసుకొని ఒక మంత్రికి ఇవ్వాల్సిన మర్యాద ఇచ్చే విధంగా పరిస్థితులను సరిదిద్దాల్సిన అవసరం ఉందని తెలుగు తమ్ముళ్లు డిమాండ్ చేస్తున్నారు.

# అసమర్థ ఎన్‌టీఏను రద్దు చేసి, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

– ఐక్య విద్యార్థి సంఘాల డిమాండ్

**కౌతాళంరూరల్, జూలై02, ప్రభాతవార్త;** నెట్, నీట్ పరీక్షలను సక్రమంగా నిర్వహించకుండా లీకేజీలు జరిగేటట్లు ప్రోత్సహించిన అసమర్థ ఎన్‌టీఏను రద్దు చేయాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఏఐఎస్ఎఫ్ కౌతాళం మండలాధ్యక్షుడు కె.మంజునాథ్, ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు మాట్లాడుతూ ఇటీవల నెట్, నీట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈనెల 4వ తేదీన దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు కేజీ టూ పీజీ విద్యాసంస్థలను బంద్ చేయిస్తున్నట్లు చెప్పారు. పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. టీఐఎస్ఎస్ ముంబాయి, ఐఐటీ ముంబాయి నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వరకు విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసులు, నిర్బంధాలు, యూనివర్సిటీల్లో స్వేచ్ఛా వయక్తీకరణ ప్రజాస్వామ్య అణిచివేత చర్యలను ఆపాలన్నారు. నీట్ నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలన్నారు.

# జూలై 4న అన్ని విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

**నంద్యాల విద్య, జూలై 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా నీట్, నెట్ పరీక్షల లీకేజిపై అనేక అవకతవకలు జరిగాయని వీటిపై సమగ్ర విచారణ జరపాలని అందుకు నిరసనగా ఈనెల 4న దేశవ్యాప్తంగా అన్ని స్కూల్స్, కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చినట్లు విద్యార్థి సంఘాలు, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, ఎన్‌యూఐ తదితర సంఘాల నాయకులు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నడ లేని విధంగా నీట్ నెట్ పరీక్షల పేపర్లను అక్రమంగా అమ్ముకున్నారని ఆరోపించారు. గత ఐదు సంవత ్సరాల్లో 65 పేపర్ లికేజి సంఘటనలు జరిగాయని వీటిపై సమగ్ర దర్యాప్తు చేయాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయాలని వారు పేర్కొన్నారు.

# లక్ష్మిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**కౌతాళంరూరల్, జూలై02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన కౌతాళంలోని బాపురం రోడ్డు పొలంలో వెలిసిన శ్రీ మూరుముకదా లక్ష్మిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతియేటా లక్ష్మిదేవి అమ్మవారి ఉత్సవం రైతులందరూ కలిసి చేస్తున్నట్లు చెప్పారు. ఉత్సవం పొలంలో విత్తనం పెట్టిన తర్వాత వర్షం కోసం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతియేటా ఉదయం అమ్మవారికి కుంకుమ, పసుపు, జలాభిషేకం, పంచామృతాభిషేకం, హోమం కార్యక్రమాలు చేపట్టామన్నారు. అనంతరం వచ్చిన వారందరికీ అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# పుల్లగుమ్మిలో సిలిండర్ పేలి కూలిన ఇంటి పైకప్పు

– ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది..
– బాధితునికి దాదాపు రూ.3 లక్షల దాకా ఆస్తి నష్టం..



**వెల్దుర్తి, జులై2,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో ఇండేన్ గ్యాస్ సిలిండర్ పేలి ఇంటి పై కప్పు కూలిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.గ్రామంలోని శివాలయం సమీపంలోని రైతు బోయ నెమ్మకాయల సోమన్న ఇంట్లో గ్యాస్ లీక్ అయి పెద్దగా శబ్దం వచ్చి సిలిండర్ పేలిపోగా ఇంటి పై కప్పు కుప్పకూలింది.ఇంట్లోని వస్తువులు మంటల్లో కాలి బూడిదయ్యాయి.ఇంట్లో బీరువాలో ఉన్న నగదు,బంగారు ఆభరణాలు,వస్త్రాలు,ఇంటో ్ల ఉన్న ధాన్యం గింజలు,ఆహార వస్తువులు సైతం ఆ మంటల్లో కాలిపోయాయి.ఆ సిలిండర్ పేలిన సమయంలో ఇంట్లో వాళ్లంతా పొలానికి వెళ్లడంతో ప్రాణపాయం తప్పింది.ఈ ప్రమాద విషయాన్ని తెలుసుకున్న ఫైర్ ఇంజన్ గ్రామానికి చేరుకుంది.ఫైర్‌సిబ్బంది మంటలు ఆర్పారు.అయినను ఫలితం లేకుండా పోయింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామ తెదేపా నాయకులు నాగేశ్వరరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఏది ఏమైనా ఆ కుటుంబానికి దాదాపు రూ.3లక్షల దాకా ఆస్తినష్టం సంభవించింది.

# ముస్లిం మైనారిటీ నాయకుల ఇళ్లపై దాడులు తగవు

**వెల్దుర్తి,జులై2,ప్రభాతవార్త :**వైకాపా ముస్లిం మైనారిటీ నాయకులు,పత్తికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.యస్.ఆరిఫ్ ఇంటిపై తెదేపాకు చెందిన వారు దాడి చేశారని ఇలా దాడి చేయడం తగదని మండల ఆవాజ్ కమిటీ అధ్యక్షులు సలాంమియ్య అన్నారు.స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన మైనారిటీ నాయకులు మహామ్మద్‌రఫి,షేక్షావలి,వార్డు సభ్యులు షఫితో కలిసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మైనారిటీల దాడులు పెరిగాయన్నారు.ప్రభుత్వ పెద్దలు తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తాము కక్ష్య సాధింపులకు పాల్పడమని స్వయంగా ప్రకటనలు చేశారని చెప్పారు.వైకాపా నాయకులు,మద్దతుదారులపై ఎలాంటి దాడులు చేయకూడదని ఓ వైపు చెప్తున్న ఇలా ఇళ్లమీదకు వెళ్లి దాడికి దిగి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదన్నారు.దాడికి వచ్చిన సమయంలో సంబంధిత అధికారులకు బాధితులు ఫోన్‌లో విషయం తెలిపిన అధికారులు ఎవరు స్పందించలేదని తెలిసిందని వారు పేర్కొన్నారు.తాము జిల్లా ఎస్పీని కలిసి తమ గోడును విన్నవించుకుంటామన్నారు.

# కోడుమూరులో ముఖ్యమంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం



**కోడుమూరు,జులై 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిభావంతులకు ఇచ్చిన హామిని నెలబెట్టుకోవడంతో మంగళవారం కోడుమూరు ప్రతిభావంతులు ముఖ్యమంత్రి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్నతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య,విజయకుమార్,కూటమి పార్టీలై న తెలుగుదేశం,బిజెపి పార్టీల నాయకులు ఎల్లప్పనాయుడు,రవీంద్రగౌడ్,వెల్పుల గోపాల్,మురళీ ,పండ్ల చిన్న నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని ఇచ్చిన హామిని నెలబెట్టుకున్నారన్నారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో అందించిన రూ.6వేల రూపాయలతో ప్రతిభావంతుల జీవితాలల్లో వెలుగునింపారన్నారు. ప్రతిభావంతులతో పాటు అవ్వతాతలకు,అక్క,చెల్లెమ్మల్లకు కూడా ఫించన్లను పెంచి ఆదుకున్నారన్నారు.

# దళితులకు న్యాయం చేయండి



**మంత్రాలయం,జూలై 2,ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలం రత్నపల్లె గ్రామానికి చెందిన గురిగింజ హనుమక్క, పెద్ద రాముడు, రామాంజినేయులకు పోలీసులు తక్షణమే న్యాయం చేయాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం దళితులకు న్యాయం చేయాలని కోరుతూస్థానిక తహశిల్దార్ శ్రీధర్‌మూర్తికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీరిపేరుపై ఉన్న భూమిని మరికొందరి దళితుల పేరుమీద పట్టా చేయించి ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన అగ్రకులానికి చెందిన బోయ ఆనంద్,గొల్ల నరేంద్ర,రామలింగం,భూపాల్,లోకేష్,సోమేష్,శేఖర్,పెద్ద అయ్యమ్మలు వీరిని కులంపేరుతో దూషిస్తూ విచక్షణా రహితంగా దాడిచేశారన్నారు.ఈ దాడిలో గురిగింజ హనుమక్క తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో ఉందన్నారు.పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసి సుమారు 14 రోజులు కావస్తున్నా నేటివరకు ఎస్ఐ నిందితులపై కేసు నమోదు చేయలేదన్నారు.కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి దళితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంజి,మండల నాయకులు రాజు,దేవపుత్ర తదితరులు పాల్గొన్నారు.

# భారీ వాహనాలతో ధ్వంసం అవుతున్న రోడ్లు

– గ్రామస్తులు ఆంధోళన



**కర్నూలు రూరల్,జూలై 2,ప్రభాతవార్త:** కర్నూలు రూరల్ మండల పరిధిలోని పూడూరు వద్ద ఏర్పాటు చేసిన కన్సట్రక్షన్ కంపెనీ క్వారీ నుండి కంకర,బిటమిన్ మిక్చర్ పరిమితికి మించి 65 నుండి 70 టన్నుల సామర్థ్యం గల లారీలు లోడుతో వెళుతుండడం వలన రోడ్డు ధ్వంసం అవుతున్నదని గ్రామస్తులు ఆంధోళన వ్యక్తం చేస్తు కేవలం 25 నుండి 30 టన్నుల బేరింగ్ కెపాసిటీ ఉన్న రోడ్డుపై భారీ వాహానాలు పోవడం వలన పూర్తిగా దెబ్బతింటున్నాయని వారు తెలిపారు. పశువులకు నీరు త్రాగుటకు ఉన్న నీటి కుంటను పూడ్చివేశారని, మైనింగ్ పేల్చుటకు ఎలాంటి అనుమతులు లేకున్నా పెద్ద ఎత్తున పేళ్ళుళ్ళు జరుపడంతో పక్కనే 100 మీటర్ల దూరంలో ఉన్న కేసీ కెనాల్ మరియు పూడురు గ్రామంలోని ఇళ్ళు దద్దరిల్లి పోతున్నాయని, అంతేకాక దుమ్ముధూళి పడడం వలన పంటలు సరిగా పండడంలేదన్నారు. పంచాయితీ కార్యదర్శిని అక్కడ క్వారీ నిర్మించుటకు అనుమతి ఇవ్వవద్దని గ్రామస్తులు పెట్టిన సంతకాలను తప్పుగా చూపించి అనుమతులు మంజూరు చేయుటకు సహాకరించాడని వాపోయారు.30 ఏళ్ళ తతరువాత ఎన్నో కష్టాలు పడి తెచ్చుకున్న రోడ్డును కొంత మంది అధికారుల, కాంట్రాక్టర్ల వల్ల రోడ్డు ధ్వంసం అవుతున్నదని గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజల అభ్యర్థన మేరకు కోడుమూరు నియోజకవర్గం ఇన్‌చార్జీ మీసాల ప్రేమ్‌కుమార్ సదరు కంపెనీ ప్రాజెక్టు మేనేజర్‌ను నిలదీయగా తగు జాగ్రత్తలు తీసుకుంటామని అలాగే పై అధికారుల దృష్టికి తీసుకెళుతామని త్వరలోనే సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ సద్దల మధదు కిషోర్,బిజెపి నాయకులు యమలేష్, జనసేన నాయకులు రవికుమార్, ప్రసాద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు పరిశుభ్రతపై శిక్షణా




**నందికొట్కూరు,జూలై 2,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డేటాల్ బనేగా స్వస్థ ఇండియా సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో నోడల్ అధికారులకు 36 పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార క్రమంలో యం.ఇ.ఓ.లు రామిరెడ్డి, ఫైజున్నిసా బేగం మాట్లాడుతు పాఠశాలల వద్ద, ఇళ్ళ చుట్టుప్రక్కల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధ్యాయులుగా కాకుండా మంచి ప్రేరణ కర్తలుగా ఉండి వారి సర్వోతోముఖాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. నంద్యాల జిల్లాలో 5 మండలాలనుండి 100 స్కూళ్ళను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పాఠశాలలో వరల్డ్ హ్యాండ్ వాష్ డే, వరల్డ్ టాయిలెట్ డే, మిన్సవల్ హైజన్ డే సంధర్భంగా విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ఐ ప్రాజెక్టు స్టేట్ మేనేజర్ ఎ.ఎన్.కుమారి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ డయేరియాపై అవగాహన సదస్సు

**నంద్యాల క్రైం,జూలై 2, ప్రభాతవార్త:** నంద్యాల అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని నందమూరినగర్, వైయస్ఆర్ నగర్‌కు సంబంధించిన అంగన్‌వాడీ సెంటర్స్‌కు మంగళవారం గర్భవతులకు, బాలింతలకు డెంగ్యూ డయేరియాపై ఐసిడిఎంస సిడిపిఓ చంద్రకళ, ఏసిడిపిఓ పద్మావతి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈనేపథ్యంలో ఓఆర్ఎస్ పౌడర్ ఎలా ఉపయోగించాలి. హ్యాండ్ వాష్‌లోని సెవెన్ స్టెప్స్, డిమానిటేషన్ వివరించారు. మూడేళ్ళ పిల్లలను అంగన్‌వాడీలోకి ఆహ్వానించే కార్యక్రమం చేపట్టారు. బుడుగజంగాల కాలనీలోని తల్లులకు ఓఆర్ఎస్‌పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఏరియా డాక్టరు రమణయ్య, సూపర్‌వైజర్ అనురాధ, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు మునిరత్న, చంద్రబాయి, సరోజ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సహాజం చేసిన సేవలే గుర్తింపు




**నందికొట్కూరు,జూలై 2,ప్రభాతవార్త:** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహాజమని వారు చేసిన సేవలే గుర్తింపు నిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఆర్.సునీత అన్నారు. మంగళవారం కళాశాలలో విధులు నిర్వహిస్తున్న గణితశాస్త్ర అధ్యాపకులు డా.ఎస్.తాజుద్దీన్, వృక్షశాస్త్ర అధ్యాపకులు డా.టి.శాలిసాహెబ్ , కళాశాల ఎలక్ట్రిషియన్ శరభయ్య పదవి విరమణ చేశారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు వారిని ఘనంగా సన్మానించారు. పదవి విరమణ పొందిన వారు చేసిన సేవను వక్తలు కొనియాడారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలి

– గడివేముల పీహెచ్‌సీలో ఆశాడే మీటింగ్



**గడివేముల, జూలై02, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని పీహెచ్‌సీలో మండల వైద్యురాలు జాబిన్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్‌జగదీష్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆశడే మీటింగ్ ఏర్పాటు చేశారు. డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి, డాక్టర్ మొల్ల జాబిన్ మాట్లాడుతూ స్టాఫ్ డయేరియా, ఓ ఆర్ఎస్, జింక్ టాబ్లెట్స్, శానిటేషన్ క్లోరినేషన్ గురించి సూచనలు తెలియజేశారు. ప్రతి ఆశా కార్యకర్త ఇంటింటికి వెళ్లి వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న వారిని గుర్తించాలని, రోజుకు మూడు నుంచి నాలుగుసార్లు వాంతులు, విరేచనాలు వస్తున్న వారిని కనుగొని ప్రతి ఇంటికి ఓఆర్ఎస్ ప్యాకెట్స్, జింక్ టాబ్లెట్స్ రెండు వారాలకు సరిపడా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జూలై 1వ తేదీ నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు జరుగుతుందన్నారు. అలాగే తాగునీటి ట్యాంకులను 15 రోజులకొకసారి శుభ్రం చేసి ప్రతిరోజూ నీటిని క్లోరినేషన్ చేయాలన్నారు. డెంగ్యూ మాసోత్సవాలు జూలై 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగుతాయని సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. కొరపోలూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రంలో ఎంపీహెచ్‌ఓ మహేశ్వరరెడ్డి, పీహెచ్ఎన్ సర్వేశ్వరమ్మ, సూపర్‌వైజర్‌లు మనోహర్, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 5న విద్యాశాఖ ఆర్జేడి జాతీయ ఎస్సీ కమిషన్ ముందు హాజరుకావాలి

–నోటీసు జారీచేసిన జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టరు


GOVERNMENT OF INDIA
NATIONAL COMMISSION FOR SCHEDULED CASTES
DIRECTOR

**నంద్యాల విద్య, జూలై 2, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో విద్యాశాఖలో జరుగుతున్న పలు అవినీతి ఆరోపణలపై మరియు అక్రమంగా సస్పెన్షన్ చేయడమే కాకుండా ఎలాంటి విచారణ చేయకుండా ఉద్యోగం నుండి తొలగించారని బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హిందీ టీచర్ సతీష్‌కుమార్ జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టరు డా. బి సునీల్‌కుమార్ బాబు ఉత్తర్వులు జారీచేశారు, ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో విద్యాశాఖలో తప్పులు మోసాలు చేసేవారు అధికంగా ఉన్నారని ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయ సంఘాలు జేఏసి పేరుతో పాఠశాలలకు వెళ్లకుండా ఓడిలు మరియు ప్రత్యేక సెలవులు అనుభవిస్తున్నారని ఆరోపించారు. సమాచార హక్కు చట్టం దుర్వినియోగం చేస్తున్నారన్న ఫిర్యాదు మేరకు నన్ను అక్రమంగా సస్పెండ్ చేశారని, నాపై విచారణ జరపకుండా నన్ను ఉద్యోగం నుండి తొలగించి మానసికంగా వేధించారని జాతీయ ఎస్సీకమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు ఉమ్మడి 4 జిల్లాల విద్యాశాఖా ఆర్జేడి ఈనెల 5న జాతీయ కమిషన్ ముందు హాజరు కావాలని ఉత్తర్వులు జారీచేశారు. అందులో జాతీయ ఎస్సీ కమిషన్ మెంబరు అయిన వడ్డేపల్లి రామచందర్ కూడ పాల్గొంటారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొనా న్నరు. హాజరయ్యే ముందు ఇందుకు సంబంధించిన అన్ని కాగితాలతో అధారాలతో హాజరుకావాలని ఆయన అదేశించారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు, జూలై02, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా) మంగళవారం నాడు మల్లాది అనుష మరియు వారి బృదం, నెల్లూరు వారిచే గాత్రకచేరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ గాత్రకచేరి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్యాక్రమంలో శివ శివ శంభక్ష;కాలబైరావాష్టకం, ఆనందామృత, విజయాంబికే, సకల మంత్రముల, అంబావాణీ, గౌరి మనోహర, వినాయకుని వలెను తదితర గీతాలను అష్టకాలను మల్లాది అనుష తదితరులు అలాపించారు. ఈ కార్యక్రమానికి వయోలిన్ సహకారాన్ని సుబ్రహ్మణ్యం, కీబోర్డు సహకారాన్ని సంగీత, మృదంగ సహకారాన్ని ఈశ్వర అందించారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## శ్రీశైలక్షేత్ర పాలకుడికి ప్రదోషకాల అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై02, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గందోధకం, పుష్పోదకం, శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

## కుమార స్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై02, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా్యణం కొసం దేవస్థానం మంగళవారం మరియు కృత్తికా నక్షత్రాన్ని పురస్కరించుకోని ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(నర్కారిసేవగా)నిర్వహించబడింది. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, జనులకు ఆయారారోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం, సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు. అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ, వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతోఎంతోఫలితంఉంటుందనిఆగమాలు చెబుతున్నాయి.

## వెలగటూరు తెలుగు దేశం నాయుడికి మృత్యువియోగము



**కోవెలకుంట్ల, జూలై 2, ప్రభాతవార్త :** వెలగటూరు గ్రామ తెలుగు దేశం నాయకుడు ధను ంజయ్‌యాదవ్‌కు మాతృవియోగము కలుగింది. కోవెలకుంట్ల మండలం వెలగటూరు గ్రామానికి చెందిన ధనుంజయ్‌యాదవ్ తల్లి సుశీలమ్మ(82) మంగలవారము తెల్లవారుజీము మృతి చెందినది విషయం తెలిపిన వెంటనేఉ రాష్ట్ర రోడ్డుభవనాల శాఖమంత్రి సతీమణి బిసి ఇందిరమ్మ గ్రామానికి చేరుకుని మృతికి సంతాపము ప్రకటించారు. అన ంతరము కుమారులు దనుంజయ్‌యాదవ్, శ్రీనివాసయాదవ్‌లపను ఓదార్చారు.

## చెప్పింది చేసి చూపించిన చంద్రన్న



**కోవెలకుంట్ల, జూలై 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అదికారమలోకి వస్తే సూపరు సిక్సు పథకాలు అమలు చేస్తానని చెప్పిన విదముగనే చేసి చూపించిన ఘనత చంద్రబాబు నాయుడుదని కోవెలకుంట్ల పట్టణ అద్యక్షులు పెనుగొండ రాజశేఖరు. కుళాయి, అన్వరు, అబిలాస్‌లు అన్నారు . రాష్ట్రంలో తెలుగు దేశం పార్టిని గెలిపిస్తే సూపరు సిక్సి పథకాలు అమలు చేస్తామని చెప్పిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రిగా ప్రమాన స్వీకారము చేసి బాద్యతుల స్వీకరించిన వెంటనే మొదటి సంతకము మెగా డియస్‌సి , రెండవ సంతము భూహక్కు చట్టం రద్దు అనే అంశాలపై చేశాడని చెప్పారు. అలాగే అదికారములోకి వస్తే పించను రూ 3000నుండి రూ 4000లకు పెంచుతామని చెప్పిన విదముగా చేశరని చెప్పారు. అలాగే ఎన్నికల కోడ్ వచ్చిన ఏప్రిల్ మాసములో నుండి జూన్ వరకు మూడు మాసాలకు కలిపి రూ 3000లను జూలై మాసములు అందిస్తామని చెప్పిన విదముగనే రూ 4000, పాతది రూ 3000కలిపి మొత్తం రూ॥ 7000అందించారని చెప్పారు. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా లబ్దిదారులు ఎగిన గంతులు వేస్తు నాట్యము కూడ చేస్తున్నారని చెప్పారు. అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలోని కర్ణమయ్య వీదిలలో మహిళలు చంద్రన్న, బిసి చిత్రపటాలకు సోమవారము పాలిబిషేకము చేశారు.

## పింఛన్‌ల పెంపు చంద్రబాబుతోనే సాధ్యం



**కొత్తపల్లి, జూలై2, ప్రభాతవార్త :** సామాజిక పింఛన్‌ల పెంపు చంద్రబాబుతోనే సాధ్యం అని నందికొట్కూర్ నియోజక వర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివనందరెడ్డి, అన్నారు. వారు మంగళవారం మండలం లోని ఎర్రమఠం, కొత్తపల్లి గ్రామాలలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఎర్రమఠం గ్రామంలో పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో కొత్తపల్లి గ్రామ సర్పంచి బుర్రబోయిన లక్ష్మిదేవి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సామాజిక పింఛన్‌ల పెంపు చంద్రబాబుతోనే సాధ్యంఅని పింఛన్‌ల పెంపు చారితాత్మకం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రెండు వేల పింఛన్‌ను మూడు వేలకు పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మూడు వేల పింఛన్‌ను నాలుగు వేలకు పెంచరన్నారు. మండలంలోని కొత్తమాడుగుల వద్ద ఆగిపోయిన శుద్దజలాల పథకం పనులను నిదులు మంజూరు చేయించి ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామన్నారు. అలాగే మండలంలో రైతులకు సాగునీటి కోసం ఎత్తిపోతల పథకాలు మంజురుకోసం కృషి చేస్తామన్నారు. గ్రామాలలో రహదారులపై మురుగునీరు నిలువుండకుండా డ్రైనేజీలు ఏర్పాటుచేస్తామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీఓ జవహర్‌బాబు మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ కోఆర్డినేటర్ లింగస్వామి గౌడ్, సర్పంచిలు చంద్రశేఖర్ యాదవ్, మశమ్మ ఎంపీటీసీ అలిభాష, మాజి సర్పంచిలు శ్రీనాథ్ రెడ్డి, రామయ్య, టిడిపి నాయకులు మోహన్ యాదవ్, నాగేశ్వరయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధిపత్యం కోసం యువత దాడులు ప్రతిదాడులు

**- ఆందోళనలో పట్టణ ప్రజలు పట్టించుకోని పోలీసులు**

**బేతంచెర్ల, జూలై 2, ప్రభాతవార్త:** యువత రాజకీయ ప్రాబల్యంతోపాటు తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలనే ఉద్దేశ్యంతో దాడులు, ప్రతిదాడులకు పాల్పడుతుండడంతో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు మాత్రం నియంత్రించడంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా పాఠశాల స్థాయి నుండి కళాశాల వయస్సు కలిగిన యువకులు కొంత మంది ముఠా నాయకుల ఆధ్వర్యంలో పలు రకాల వ్యసనాలకు బానిసలుగా మారి ఆధిపత్యాల కోసం ఒకరి పై ఒకరు దాడి చేసుకోవడం జరుగుతూ వస్తుంది. దీనికి తోడు కొన్ని రాజకీయ పార్టీలు ముఠా నాయకులకు అండగా ఉండడంతో ఊరు వెలుపల ఒకరి పై ఒకరు దాడి చేసుకుంటూ ఉండేవారు. పలుమార్లు కత్తులు, రాళ్ల విసురుకున్న వీడియోలు సైతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేసినట్లు చర్చలు జరిగినా పోలీసులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపించాయి. ఈనెల 1వ తేది రాత్రి ఏకంగా పట్టణంలోని జనావాసాల మధ్య అర్ధరాత్రి వేళ రెండు వర్గాల యువత ఆధిపత్యం కోసం దాడులకు దిగారు. దీనిని సర్ది చెప్పేందుకు వెళ్లిన మహిళలకు సైతం తీవ్ర గాయాలైనట్లు వారి పై దాడులు జరిగినట్లు తెలిసింది. అయితే పోలీసులు ఇప్పటికీ కూడా కేసు నమోదు చేయలేదని చెప్పడం గమనార్హం. ఇది ఇలానే కొనసాగితే పట్టణంలోని ప్రజల ప్రశాంతతకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు యువత దాడులకు పాల్పడి ఒకరినొకరు కొట్టుకోవడంలో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఇలాంటి ఘటనలు మరోమారు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రాహుల్ గాంధీ హిందువులకు క్షమాపణ చెప్పాలి

**- హిందువుల పై నోరు పారేసుకుంటే ఖబర్దార్**



**బేతంచెర్ల, జూలై 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ హిందువుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని హిందువుల పై నోరు పారేసుకుంటే ఖబర్దార్ అని బీజేపీ, హిందు ధార్మిక సంఘాల ప్రతినిధులు హెచ్చరించారు మంగళవారం స్థానిక హిందు ధార్మిక సంఘాలు నల్లరిబ్బన్లతో నిరసన ర్యాలీ చేశాయి. పాతబస్టాండ్‌లో రాస్తారోకో నిర్వహించి విశ్వహిందూ పరిషత్, సమరసత సేవా ఫౌండేషన్, బీజేపీ ప్రతినిధులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ హిందు మతం పట్ల, హిందువుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. హిందు దేశంలోనే హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరే నాయకుడైనా హిందువుల పై నోరు పారేసుకునేందుకు సాహసిస్తే ఖబర్దార్ అని వారు హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి, గౌరు ఉసేన్‌రెడ్డి, సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధులు నాగమోహన్, బీజేపీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, హిందు ధార్మిక సంఘాల ప్రతినిధులు భజన కృష్ణయ్య, శ్రీనివాసులు, పలువురు హిందువులు పాల్గొన్నారు.

## డిగ్రీ అన్‌లైన్ ప్రవేశాల కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల -నేటి నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభం



**నంద్యాల విద్య, జూలై 2, ప్రభాతవార్తః** ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ఈఏడాది వివిధ డిగ్రీ కోర్సుల్లో అన్‌లైన్ ప్రవేశాల కౌన్సిలింగ్‌కు ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ జారీచేసింది. జూలై 10 వరకు అన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించింది. జూలై 4 నుండి 6వ తేది వరకు స్పెషల్ క్యాటగిరి విద్యార్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహిస్తారు. కోర్సులు, కళాశాలల ఎంపికకు, ఐచ్ఛికాల నమోదుకు జూలై 11 నుంచి 15 వరకు అవకాశం కల్పించారు. జూలై 19న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్లుపొందిన అభ్యర్థులు జూలై 20 నుంచి 22 లోపు అయా కళాశాలల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది. డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు ధరఖాస్తుచేసుకునే విద్యార్థులు గుర్తింపుపొందిన ఇంటర్మీడియట్ బోర్డు తత్సమాన కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఏవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు, ఆర్ట్స్, సైన్స్, సోషల్ సైన్స్, కామర్స్, మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్ వంటి కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు వెబ్ కౌన్సిలింగ్‌లో పాల్గొనడానికి ధరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## మొహరం పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



**ఆళ్లగడ్డ, జూలై 2, ప్రభాతవార్తః** త్యాగాలను చిహ్నమైన మొహరం పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆళ్లగడ్డ పట్టణ సిఐ రమేష్ బాబు అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ మున్సిపాలిటి పరిధిలోని చింతకుంట గ్రామంలో మొహరం వేడుకలకు ముస్లీం పెద్దలు అనుమతి కోరారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ మొహరం పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవడానికి గ్రామ పెద్దలు చోరవచూపాలన్నారు. అలాగే మొహరం సందర్బంగా ప్రత్యేక పోలీస్ బందోబస్తు కూడ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

## మదర్‌మోడల్ స్కూల్‌ను తనిఖీచేసిన ఎంఈఓ శ్రీదర్‌రావు



**అవుకు, జూలై 2, ప్రభాతవార్తః** అవుకు పట్టణంలోని మదర్‌మోడల్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌ను మండల ఎంఈఓ శ్రీధర్‌రావు మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ స్కూల్‌లోని అడ్మిషన్లను మరియు రికార్డులను పరిశీలించడం జరిగిందని ఆయన తెలియజేశారు. బోధన, బోధనేతర విషయాలను పరిశీలించినట్లు ఆయన తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులకు సులభ రీతీలో బోధించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మదర్ మోడల్‌స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపూరి శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్, ప్రిన్సిపాల్ రామకృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఏ బుడ్డాకు అభినందనలు తెలిపిన రియల్‌ఎస్టేట్ వ్యాపారులు



**ఆత్మకూరు జూలై02, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి అభినందనలు తెలియజేసేందుకు ఆత్మకూరు రియల్‌ఎస్టేట్ వ్యాపారుల అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల సలాంబాష ఆధ్వర్యంలో మంగళవారం ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా ఎంఎల్‌ఏకు పూలపుష్పం, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రియల్‌ఎస్టేట్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే ఎంఎల్‌ఏ బుడ్డాతోనే సాధ్యమవుతుందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని విదాలుగా ముందుకు వెళ్తున్న ప్రభుత్వానికి అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని కోనియడారు. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం టిడిపి ప్రభుత్వమే బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందని వివరించారు.

## జూలై 4న కేజి టు పీజీ విద్యాసంస్థల బంద్



**కర్నూలు విద్య, జూలై 2, ప్రభాతవార్తః** నీట్, యూజీసీ నెట్ పరీక్షల పేపర్ల లీక్ నిరసిస్తు జూలై 4న విద్యార్థి సంఘాల అద్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. ఈసందర్భంగా కలెక్టరేట్ అవరణలోని మీడియాపాయింట్ వద్ద పోస్టర్‌లను విడుదల చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాజు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రంగప్పలు మాట్లాడుతూ నీట్, నెట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, పేపర్ లికేజీపై సిట్టింగ్ సుప్రీంకోర్టు జడ్జీతో విచారణ జరిపించాలని కోరుతూ విద్యార్థి సంఘాల అధ్వర్యంలో బంద్‌పోస్టర్‌లు విడుదల చేయడం జరిగిందన్నారు. మోడీ 3.0 ప్రభుత్వం కేరాఫ్ అక్రమాలకు అడ్రస్‌గా మారిందని ఆరోపించారు. ఇలాంటి అక్రమాలపై ప్రధాని మోదీ స్పందించాలని, జరిగిన అక్రమాలకు బాధ్యత వహిస్తు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టిఏను రద్దుచేసి తిరిగి నీట్ పరీక్షను నిర్వహించాలని కోరారు. జూలై 4న జరిగే బంద్‌లో విద్యార్థులు, కళాశాల యాజమాన్యం, మేధావులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నగర కార్యదర్శి సాయి, ఏఐఎస్‌ఎఫ్ నగర నాయకులు శరత్, ఆశోక్, పిడిఎస్‌యు నాయకులు పాల్గొన్నారు.

## ఓంకారేశ్వరుని దర్శించుకున్న బుడ్డా దంపతులు



**బండిఆత్మకూరు, జూలై2, ప్రభాతవార్తః** మండలంలోని నల్లమల ప్రాంతంలో వెలసిన శ్రీగంగా సమేత ఓంకారసిద్దేశ్వరుని మంగళవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సతీమణి శైలజమ్మలు దర్శించుకున్నారు. ముందుగా అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనతరం గర్భగుడిలో శివలింగానికి బుడ్డా దంపతులు అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్య క్రమంలో బన్నూరు రామలింగారెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, సురేష్‌రెడ్డి, మనోహర్ చౌదరి, వెంగల్‌రెడ్డిపేట శ్రీనివాసులు, చెన్నారెడ్డి, ఉప సర్పంచ్ లింగారెడ్డి, వెంకటాపురం రామకృష్ణ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య విద్యాసేవలు మరువలేనివి




**ఆదోనిలీగల్, జూలై02, ప్రభాతవార్త;** ఆదోని పురపాలక సంఘంలో నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఎన్.రామయ్య మంగళారం పదవీ విరమణ పొందారు. పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని స్థానిక పాఠశాలలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు సి.నాగరాజు, వి.రమేష్‌నాయుడు, ఎస్.లోక్యనాయక్, వీరచంద్రయాదవ్, ప్రహ్లద, రవి, భీమరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో 37 సంవత్సరాలు సుధీర్ఘంగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి అనేక మంది విద్యార్థినీ, విదాయర్తులకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నతమైన హోదాల్లో నిలిపే వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొంది, నేడు పదవీ విరమణ పొందుతున్న ఎస్టీయూ సీనియర్ నాయకులు ఎన్.రామయ్య సేవలు మరువలేనివని వారు కొనియాడారు. ఈ పదవీ విరమణ సన్మాన సభలో ఎస్టీయూ నాయకులు ప్రసాద్, ఉరుకుందప్ప, పద్మావతి, కళ్యాణి, రాజా, సతీష్, నిరంజన్, శ్రీనివాసులు, రాముడు, గురురాజా, నగేష్, మారయ్య, విజయ్, వీరేష్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## అసుపత్రిలో చికిత్సపొందుతున్న వ్యక్తికి ఫించన్ అందజేసిన వేల్ఫేర్ అసిస్టెంట్ శివకృష్ణ



**పగిడ్యాల, జూలై 2, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం గణపురం గ్రామపంచాయతీ పరిధిలోని బొబ్బిటి వెంకటరమణారెడ్డి కిడ్నీపెయిల్యూర్ లక్షణాలు వుండటం తోకర్నూలు ప్రభుత్వఆసుపత్రిలో చికిత్స పొదుతున్నారు. ఏఆసుత్రిలోచికిత్స పొందుతున్నాడనీ సమాచారం గ్రామంలో తెలుసుకుని రెండు రోజుల్లో ఫించన్ పంపిణీ చేయవలసివుండటంతో మంగళవారం వేల్ఫేర్ అసిస్టెంట్ పి.శివకృష్ణ సొంత ఖర్చులతో కర్నూలు ప్రభుత్వ అసుపత్రికి వెళ్లి బొబ్బిటి వెంకట రమణారెడ్డికి రూ. 10,000లు ఫించన్‌ను అందజేశారు. దీంతో గ్రామస్తులు పలువురు వేల్ఫేర్ అసిస్టెంట్ శివకృష్ణను అభినందించారు.

## ఆడపిల్ల చదువే ఇంటికి వెలుగు - బ్రహ్మనందాచారి

**బనగానపల్లె, జూలై 2, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని దేవనగర్ ప్రాథమిక పాఠశాల నందు శ్రీ జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మనందాచారి ఆధ్వర ్యంలో పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఆడపిల్ల చదువే ఇంటికి వెలుగు, బాలిక విద్యను ప్రోత్సహిద్దాం అనే కార్యక్రమం పై బ్రహ్మనందాచారి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మందాచారి మాట్లాడుతూ ఆడపిల్ల చదువే ఇంటికి వెలుగని, మీ పిల్లలను మగపిల్లవాడితో సమానంగా ఆడపిల్లలను చదివించాలని, బాలిక విద్యను ప్రోత్సహించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుతా్వలు విద్యలోను, ఉద్యోగాల్లోను ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాయని, ఆడపిల్ల చదువుతోనే ఇంటికి వెలుగని ఆయన అన్నారు. దేవనగర్ పాఠశాల హెచ్‌ఎం ఉసేన్‌వలి, ఉపాధ్యాయుడు బాలగురెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే సదుపాయాలు, విద్య యొక్క విశిష్టతను వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు, పెన్నులు బ్రహ్మనందాచారి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిట్టకందాల మహ్బైతుల్లా ఆధ్వర్యలో పంపిణి

**శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో ప్రారంభం**



**ఆత్మకూరు జూలై02, ప్రభాతవార్త:** ఎన్‌టిఆర్ భరోసా నూతన పెన్షన్లను పంపిణి కార్యక్రమంను పట్టణంలోని 8వ వార్డు కౌన్సిలర్ మిట్టకందాల మహ్బైతుల్లా, మిట్టకందాల అలిసాహెబ్‌ల ఆధ్వర్యలో వితంతువులకు, వికలాంగులకు, వృద్దులకు రూ. 4వేల నుంచి రూ. 6వేల పెన్షన్లు పంపిణి చేశారు. ఈ సందర్బగా మిట్టకందాల మహ్బైతుల్లా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో వార్డులో నూతన పెన్షన్ల పంపిణి కార్యక్రమంను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో పెన్షన్ల పంపిణి కార్యక్రమం పండుగలాగ కొనసాగిందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన సంక్షేమపథకాలు నేరవేర్చడం హర్శించదగ విషయమని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి కొనసాగాలంటే ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని వివరించారు. అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించిన బుడ్డా కుటుంబాని నియోజకవర్గ ప్రజలు గుర్తించుకోవాలని తెలియజేశారు. వైసిపి ప్రభుత్వంలో రాక్షస పాలన కొనసాగిందని విమర్శించారు. నేడు అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమ్వనయం చేస్తూ సుపరిపాలన కొనసాగించే విదంగా టిడిపి ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డాకు ఇచ్చిన మాట నేరవేర్చడంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సచివాలయ ఆడ్మిన్‌లు నాగూర్‌ఖాన్, సోమరాజు, ఏఎన్‌ఎంలు కాశేశ్వరిబాయి, సచివాలయ సిబ్బంది విజయకుమారి, నవీన్, మనోహార్, ఆది నారాయణ, బాలరాముడు, సుల్తాన, యాస్మిన్, మున్సిపల్ సిబ్బంది రాంప్రసాద్, బాస్క ర్, నాగబ్రహ్మం, 8వ వార్డు ఇంచార్జి అమలాపురం షాకీర్, యువ నాయకుడు అబ్దుల్‌హనిఫ్, జబివు ల్లా, అజాం, మహ్మద్, గున్ను, బన్నూరు బషీరూన్, ప్రవళీకబాయి, మున్నా, కోఆప్షన్‌మెంబరుషాకీర్, పాల్గొన్నారు.

# టైటిల్ రద్దు.. రైతుల్లో ఆనందం- మాండ్ర, ఎంఎల్ఏ

**జూపాడుబంగ్లా, జూలై 2 ప్రభాతవార్త :** రైతుల పాలిట ఉరిగా మారిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడంతో రైతులు, ప్రజల కళ్లలో ఆనంద భాష్పాలు వెల్లువెత్తున్నాయని నంద్యాల పార్లమెంట్ సమన్వయకర్త మాండ్ర శివానందరెడ్డి. ఎమ్మెల్యే జయసూర్యలు అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో వెలుగు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఎన్‌ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక భద్రత పెన్షన్లు రూ 4 వేలకు పెంచడంతో అవ్వాతాతలు తమ పెద్ద కొడుకుగా చంద్రబాబునాయుడును ఆశీర్వదిస్తున్నారన్నారు. చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు రూ2000లు ఉన్న పెన్షన్ జగన్ హయంలో రూ.మూడు వేలకు చేరేందుకు ఐదేళ్లు పటిందన్నారు. ముఖ్యంగా అన్నా క్యాంటీన్ల ఏర్పాటు చేయడంతో అర్ధాకలితో అలమటిస్తున్న వారు చంద్రబాబును దీవిస్తున్నారన్నారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి హోదాలో నారా చంద్రబాబు నాయుడు మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడంతో హర్షనీయమన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకే ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వంలో జైయిన్ ఇరిగేషన్ పరిశ్రమకు నీటి వినియోగానికి అనుమతి ఇవ్వకపోవడంతో పరిశ్రమ నిలిచిపోయిందని, దీంతో నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్నారు. బాబు ముఖ్యమంత్రి కావడంతో మళ్లీ జెయిన్ ఇరిగేషన్ పరిశ్రమకు మంచిరోజులు వచ్చాయన్నారు. అదే విధంగా గత టిడిపి హయంలో చేపట్టిన సీడ్‌పార్కును సిఎం దృష్టికి తీసుకెళ్లి వాటిని పున :ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్,ఎంపిడిఓ నూర్జాహన్, ఎపి దేగలయ్య,సిసి గాంధీ,ఎపిఎం అంబమ్మ, ఏపిఓ గౌరీబాయి, జిల్లా అధికార ప్రతినిదిజ గిరీశ్వరరెడ్డి, ఎంపిటిసి మోతె వెంకటమ్మ, సర్పంచులు మోటు బాలయ్య, బాలమద్దిలేటి, టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్




రవికాంత్, పిక్కిలి శ్రీనివాసులు, రమణారెడ్డి,రవియాదవ్, కృష్ణయ్య యాదవ్ ,జంగాలపెద్దన్న, వెంకటేశ్వరరావు(బాబు),సుధాకర్, శివరామిరెడ్డి, కృష్ణా రెడ్డి,శేఖర్‌గౌడు తదితరులు పాల్గొన్నారు.

# పగిడ్యాల మండలంలో ఎన్‌టిఆర్ బరోసా ఫించన్ 99.10శాతం పంపిణీ



**పగిడ్యాల, జూలై 2,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని 10 గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న వివిధరకాల ఫించన్ దారులు 4947 మంది ఉన్నారు. ఎన్‌టిఆర్ బరోసాఫించన్ కింద రూ.3,30,62,500లు మంజూరు కావడం జరిగింది. ఎన్నికల సందర్భంగా ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానేరూ. 3000లు ఫించన్ రూ.4000లు పెంచడంతోపాటు మూడు నెలలకు సంబందించి రూ.1000లు చొప్పున రూ. 7000లు ఫించన్ పంపిణీ చేస్తామనీ నాటి ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సిఎం చంద్రబాబు నాయుడు పదవిచేపట్టిన వెంటనే రెండవ సంతకం ఫించన్ పెట్టారు.అంతటితో ఆగక ఇంటింటికి వెళ్లి ఫించన్ పంపిణీ చేయాలనీ గ్రామ సచివాలయసిబ్బందితోపాటు రెవెన్యూ సిబ్బందికి సిఎం చంద్రబాబాబు నాయుడు ఆదేశాలుజారీ చేయడంతోపాటు సిఎం స్వయాన ఫించన్ దారులకుఫించన్ పంపిణ చేయడం విశేషం.ఈ నేపథ్యంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కూడా ఫించన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలనీసూచించారు. దీంతో మండల కేంద్రమైన పగిడ్యాలలో సోమవారం నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎంఎల్ఏ గిత్త జయసూర్య పంపిణీ చేశారు. అదేవిధంగా మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరరెడ్డి మండలంలోని పాతముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడు గ్రామాల్లో ఫించన్ పంపిణీ చేశారు. టిడిపి నాయకులు,కార్యకర్తలు సహితం ఫించన్ పంపిణీ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. పగిడ్యాల మండలం పరిధిలో 10గ్రామ సచివాలయాల పరిధిలో 4947మంది ఫించన్ దారులు వుండగా వీరికి రూ. 3,30,62,500లుమంజూరు కాగా అందులో రెండు రోజుల్లో 4899 మందికి ఫించన్ దారులకు రూ. 3,27,26,500లు పంపిణీ చేయడంతో 99.10శాతంపించన్ పంపిణీ జరిగిందనీ, డెత్, వలసవెళ్లడం వల్ల డోర్‌లాక్ ఇతరకారణాలవల్ల అందుబాట్లో 48మందిలేరనీ మండల అభివృద్ధి అధికారికవిరాజు తెలిపారు.

## ప్రతికార్యకర్త గర్వపడేలా పనిచేస్తా -ఎమ్మెల్యే బుడ్డా



**బండిఆత్మకూరు, జూలై 2, ప్రభాతవార్త:** తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి కార్యకర్త గర్వపడేలా పనిచేస్తానని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మంగళవారం ఓట్ ఫర్ థ్యాంక్స్ కార్యక్రమం కాకనూరు, లింగాపురం, సంతజూటూరు గ్రామాల్లో నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే బుడ్డాకు గ్రామ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికి అందుబాటులో ఉండి వారి సమస్యలు వింటూ పనిచేస్తానన్నారు. శ్రీశైలం నియోజకవర్గం నుంచి రెండవసారి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నుకోని తనకు ఎక్కువ బాద్యత పెట్టారని దానిని సక్రమంగా నిర్వహిస్తానని గ్రామాలు అభివృద్ధిచేస్తానన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విదంగా రూ.7 వేల పెన్షన్ మొత్తాన్ని ఒకేసారి వృద్దులకు, వికలాంగులకు అందించిన ప్రభుత్వం మన చంద్రన్న ప్రభుత్వం అన్నారు. గ్రామాల్లో గొడవలు సృష్టించకుండా అభివృద్ది మాత్రమే చేయాలని నాయకులకు సూచించారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. మెజార్టీ తక్కువ వచ్చిన గ్రామాల్లో రెట్టింపు పనిచేసి రాబోయే కాలంలో ఓట్లు అడుగుతామని ఎమ్మెల్యే బుడ్డా అన్నారు. ఈకార్య క్రమంలో బన్నూరు రామలింగారెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, కంచర్ల సురేష్‌రెడ్డి, మనోహర్ చౌదరి, వెంగల్‌రెడ్డి పేట శ్రీనివాసులు, షేక్ బాబు హేమ సుందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పరుశురాంరెడ్డి, నర్ల నాగేశ్వర్‌రెడ్డి, తోట శ్రీను, వి రామకృష్ణ, వుశేనయ్య, పాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఇంటిలో నాలుగు పింఛన్లు 44వేల రూపాయల పంపిణి



**ప్యాపిలి జూలై2(ప్రభాతవార్త):** సమాజంలో అభాగ్యులకు అసరాగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ఫించన్ల పంపిణికి శ్రీకారం చుట్టారు. గతంలో వందల రూపాయలలో ఉన్న ఫించన్‌ను నేడు వేల రూపాయలకు చేరింది. గత పాలకులు తొలుత ఫించన్‌ను రూ75లతో ప్రారంభించారు. క్రమేపి రెండు వందల నుండి ఐదు వందలకు పెంచి పంపిణి చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి ఫించన్‌ను వెయ్యి రూపాయలకు పెంచగా రాష్ట్ర విభజన తరువాత ఏర్పడిన టిడిపి ప్రభుత్వంలో ఫించన్‌ను రెండు వేల రూపాయలకు పెంచారు. వైకాపా ప్రభుత్వం ఏడాదికి 250 రూపాయల ప్రకారం పెంచి మూడు వేలరూపాయలను ఫించన్‌గా పంపిణి చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఫించన్‌ను రాజకీయ అంశంగా మార్చి పోటి పడిన రాజకీయ పక్షాలు ఫించన్‌ను నాలుగు వేలకు పెంచారు. టిడిపి అధ్యక్షులు చంద్రబాబు ఏకంగా ఎన్నికల నోటిషికేషన్ నాటి నుండి నాలుగు వేలు ఇస్తామని, ఏఫ్రిల్ నుండి జూన్ వరకు వైకాపా ప్రభుత్వం అందించిన ఫించన్‌కు అదనంగా వెయ్యి రూపాయలను కలిసి మూడు నెలలకు మూడు వేల రూపాయలను జూలైనెలలో ఏడు వేల రూపాయలను ఇస్తామని ఎన్నికల ప్రచారంలో జోరుగా ప్రచారం చేశారు. ఎన్నికలలో టిడిపి విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన చంద్రబాబు జూలై 1న వితంతువులకు,వృద్దులకు ఏడు వేల రూపాయలను, వికలాంగులకు నాలుగు వేల నుండి పెంచిన ఆరు వేల రూపాయలను, నిస్సహకులకు నెలకు ఐదు వేలు ఉన్న ఫించన్‌ను ఏకంగా 15వేల రూపాయలకు పెంచి పంపిణి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫించన్ల పంపిణిని జాతరలా నిర్వహించారు. ప్యాపిలి పట్టణంలో ఒకే కుటుంబానికి ఫించన్ల కింద 44 వేల రూపాయలను అందించారు. పట్టణంలోని బిసి కాలనీకి చెందిన తిరుపూరి వెంకటేష్‌కు వృద్దాప్య ఫించన్ కింద ఏడువేలు, రతిదేవికి వితంతవు కింద ఏడు వేలు, రాజు, రమ్య నిస్సహయక పింఛన్ కింద 30వేల రూపాయలతో కలిపి 44 వేల రూపాయలను టిడిపి నాయకులు గుజ్జునేని పుల్లయ్య, జక్కల శ్రీనివాసరావులు పంపిణి చేశారు. ఫించన్లను పెంచి ఇచ్చిన మాట ప్రకారం పెంచిన ఫించన్‌ను పంపిణి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. పించన్ అనేది అసరాగా ఉండాలే తప్ప ఆదాయంగా ఉండకకూడదని మేధావులు భావిస్తున్నారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి ఫించన్ల కింద నాలుగు వేల కోట్ల రూపాయలను అప్పులు చేసి పంపిణి చేయడం విశేషం. ఫించన్లను రాజకీయ అంశంగా ఉండే వరకు ఫించన్ల పెంపు ఉంటుందని, ఇప్పటికే ప్రభుత్వ నెలవారీ ఆదాయంలో పింఛన్‌ల కోసమే అధికవాటాను కేటాయిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికి ఫించన్ల పంపిణి ఒక పండుగలా మారడం ఆనందం కలిగిస్తున్నా..మరోవైపు ఆర్ధికంగా అప్పులు పాలు చేస్తున్నారన్న బాధ ప్రజలలో నెలకోందని చెప్పవచ్చు.

## టెట్‌కు దరఖాస్తుల స్వీకరణ

### - డిఎస్సీలో టెట్ మార్కులకు 20శాతం వేయిటేజ్



**నంద్యాల విద్య, జూలై 2, ప్రభాతవార్త:** ఈఏడాది ఫిబ్రవరిలో వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ నోటిఫికేషన్‌ను కొత్త ప్రభుత్వం రద్దుచేసింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ జీఓ నం.256ను విడుదల చేసింది. ఎన్నికల ముందు ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే మెగా డిఎస్సీని విడుదల చేస్తామని ప్రకటించింది. ఆమేరకు 16,347 పోస్టులతో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. పాత డిఎస్సీని రద్దుచేసింది. నూతనంగా టెట్ నోటిఫికేషన్ జారిచేసింది. మెగా డిఎస్సీ కోసం మరోసారి టెట్ నిర్వహిస్తామని గతంలోనే ప్రకటించారు. ఈమేరకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. జూలై 4వ తేది నుంచి 16వ తేది వరకు టెట్ ధరఖాస్తులు స్వీకరిస్తామని విద్యాశాఖ కమిషనరు సురేష్ కుమార్ ఆదేశాలు జారీచేశారు. ఈ డిఎస్సీలో 20 శాతం ఉంటుందన్నారు. జూలై 25 నుంచి టెట్ హాల్ టిక్కెట్‌లను జారీచేశామని, ఆగష్టు 5 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఆగష్టు 25 టెట్ ఫైనల్ కీ ఉంటుందని 30న ఫలితాలు విడుదల చేస్తామని విద్యాశాఖ కమిషనరు ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు. టెట్ పరీక్షలకు విధి విధానాలు, సిలబస్‌ను కూడ ప్రకటించారు. టెట్ ఫలితాల అనంతరం కొద్దినెలలు గ్యాప్ ఇచ్చి డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి నూతనంగా డిఎస్సీ నియామకాలు చేపట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు విద్యాశాఖ కమిషనర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## హిందూవులపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన రాహుల్ గాంధీని బర్తరఫ్ చేయాలి



**కర్నూలు విద్య, జూలై 2, ప్రభాతవార్త:** లౌకిక భారతదేశంలో అన్ని మతాలను సమానంగా చూడాలన్న అంబేద్కర్ మహాశయుడు ఏర్పరచిన భారత రాజ్యాంగం యొక్క నిర్దేశ్యాన్ని కూడ తుంగలో తొక్కి ఓటుబ్యాంకు రాజకీయాల కోసం లోక్ సభలో ఇండియా కూటమి, ప్రతిపక్ష కూటమి నాయకుడు పార్టీ సభా నాయకుడు రాహుల్‌గాంధీ మెజార్టీ ప్రజలు నివసించే భారతదేశంలో ఉన్న హిందువుల పట్ల అనుచితమైన తీవ్రమైన వ్యాఖ్యాలు సభా ముఖంగా చేయడం గర్హనీయం హిందువులు ఎప్పుడు హింస హింస హింస చేస్తుంటారని అసత్యం. అసత్యాన్ని పలుకుతుంటారని తీవ్రమైన మతవిద్వేషాన్ని కలిగి ఉంటారని హిందూ సనాతన ధర్మంపై ఏమాత్రం అవగాహన లేని రాహుల్ గాంధీ గౌరవ సభలో అనడం అతని తెలివితక్కువ తనానికి నిదర్శనమని తాను రాజీనామా చేసిన కేరళలోని వాయినాడ్ నుండి తన చెల్లిలి ప్రియాంక గాంధీని గెలిపించుకోవడానికి ఇంత నీచానికి దిగడం రాహుగాంధీకే చెల్లిందని విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ అధ్వర్యంలో కలెక్టరు కార్యాలయం నందు జరిగిన నిరసన ధర్నాలో కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ దుయ్యబట్టారు. జిల్లా కార్యదర్శి మాళిగి భానుప్రకాష్ మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ మత రాజకీయాలను, ఓటు బ్యాంకు రాజకీయాలను చేస్తు తన పబ్బాన్ని గడపాలని చుసో్తందని కాంగ్రెస్ చేసే అన్ని చర్యలను హిందూ సమాజం గమనిస్తుందని సరైన సమయంలో తగిన బుద్దిచెప్పాలన్నారు. కార్యక్రమంలో బజరంగ్ దళ్ కన్వీనరు నీలి నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శులు గోవిందరాజులు,ఈపూరినాగరాజు పాల్గొన్నారు.

## హోటల్‌ను తనిఖీ చేసిన ఫుడ్ సేఫ్టి అధికారులు



**నందికొట్కూరు,జూలై 2,ప్రభాతవార్త:** పట్టణంలోని పాండు హోటల్ నందు నిభంధనలకు విరుద్దంగా అనుమతులు లేని ఆయిల్, వివిధ రకాల రంగులు వాడుతున్నారని, పరిశుభ్రత పూర్తిగా లోపించిందని ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం నంద్యాల జిల్లా ఫుడ్ సేఫ్టి అధికారులు అకస్మిక తనిఖీలు చేశారు. హోటల్‌లో ఆహార పదార్థాలలోకి వాడుతున్న ఆయిల్, ఇతర వస్తువులను సేకరించి శాంపిల్స్‌ను పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపుతున్నామని అవి వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టి అధికారులు వెంకట్రాముడు, ఖాసింవలి తెలిపారు. హోటల్‌లో వాడుతున్న కూరగాయలు నాసిరకంగా ఉన్నాయని, అపరిశుభ్రతకు హోటల్ నిలయంగా ఉండడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజినల్ వ్యాధులు ప్రభలు తున్నందున హోటళ్ళలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని వారు తెలిపారు.

## సాగు నీటి పారుదలను అభివృద్ధి చేయాలని వినతి

### - టీడీపీ నాయకులు కె.యి శేఖర్ గౌడ్



**కోడుమూరు,జూలై 2, ప్రభాతవార్త :** దిగువ కాలువ పరిధిలో ఉన్న ఆయకట్టు భూములకు ఈ ఏడాదైన రైతులకు సాగు నీటిని అందించాలని స్థానిక టీడీపీ నాయకులు కె.యి శేఖర్ గౌడ్ కోరారు. కోట్ల స్వగ్రామమైన లద్దగిరిలో డోన్ శాసన సభ్యులు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన కోట్లకు పూలమాల వేసి అభినందనలు తెలిపారు. అనంతరం కోట్లకు సాగు నీటి సమస్యల గురించి వివరించారు. గత ఐదేళ్ల నుంచి ఈ ప్రాంతంలో సాగు నీటి పారుదల లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురైయ్యారన్నారు. ఈ ఏడాదైనా త్వరలో చేపట్టే ఐఎబి సామావేశంలో తుంగభద్ర దిగువ కాలువ కింద ఉన్న ఆయకట్టు భూములకు సాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతే గాక రబీ సీజన్ కింద రబిలో ఇక్కడి సాగు చేసుకునే రైతులకు సాగు నీరందించేందించాలని కోట్లకు విన్నవించారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై02,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.

## పేదల మోములో చిరునవ్వు చూడటానికే రూ 7000 పించను



**నంద్యాల, హస్పటల్, జూలై 2,ప్రభాతవార్త** రాష్ట్రంలో ఉన్న పేద మోములో చిరునవ్వు చూడటానికే రూ 7000 పించను అందిస్తున్నామని న్యాయ శాఖ మంత్రి యన్‌యిడి ఫరూక్, మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డిలు అన్నారు. మంగళవారము ఉ నంద్యాల ఎట్టణంలోని నందమూరినగరులో యన్‌టిఆర్ భరోసా పించనులను మంత్రి, మాజీ మంత్రులు కలిసి పంపిణీ చేశారు.ఈసందర్భముగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టు బడి పెంచిన పించను 4000, అలాగే పాత పించనులు రూ 3000కలిపి రూ 7000అందించామని చెపా్పరు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టి కార్యదర్శి తులశిరెడ్డి మున్సుపల్ కమీషనరు నిరంజన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేత



**చాగలమర్రి, జూలై 2, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దబోదనం సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ విజయలక్ష్మి నంద్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వితంతుకు పింఛన్ అందజేశారు. పింఛన్ లబ్దిదారురాలు సౌజన్య గత రెండు రోజుల నుంచి నంద్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో ఆమె ఇంటి దగ్గర విషయం తెలుసుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్ నంద్యాల ఆసుప్రతికి వెళ్లి పింఛన్ అందజేశారు. విషయం తెలుసుకున్న అధికారులు, గ్రామస్థులు ఆమెను అభినందించారు.

## పించను తీసుకున్న గంటకే వృద్దుడు మృతి



**నంద్యాల, జూలై 2,ప్రభాతవార్తప్రతినిది :** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పించనుతో పాటు అదనముగా గత పాలనలోని పించను తీసుకున్న గంటకే ఓ వృద్దుడు కన్ను మూసిన సంఘనట పుసులూరు గ్రామంలో చోటు చేసుకుంది. నంద్యాల మండలం లోని పుసులూరు గ్రామంలో గుమ్మడి పెద్ద సుబ్బారాయుడు(75) వృద్యాప్య పించను తీసుకుని గంటకే మృతి చెందాడు,సోమవారము సచివాలయ సిబ్బంది గ్రామ టిడిపి నాయకులు మాజీ సర్పంచు సతీష్‌కుమారు గుమ్మబడి పెద్ద సుబ్బారాయుడు ఇంటికి వెళ్లి సియం ముఖ్యమంత్రి అందించి రూ 7000 పించను అందించారు అయితే దానిని తీసుకున్న వృద్దుడు ఒక గంటకే కన్ను మూశారు.

## పేదల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయం

### -నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**పాములపాడు, జూలై 2, ప్రభాతవార్త:** నిరుపేదల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎన్టిఆర్ భరోసా, సామాజిక పెన్షన్‌లపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు పింఛన్ల పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. ఒకేసారి రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచడం జరిగిందని తెలిపారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పింఛన్ల పంపిణిని పూర్తి చేయాలని అదేశించారు. అనంతరం పాములపాడులో పింఛన్లను లబ్దిదారులకు పంపిణి చేశారు. గ్రామపంచాయితీలకు మంజూరు అయిన ట్రాక్టర్లను ప్రారంభించారు. అతిసారా వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించే గోడపత్రికలను అవిష్కరించారు. ఈకార్య క్రమంలో ఎంపీడిఓ సరస్వతీ, ఐకెపి ఎపిఎం అనురాధ, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, కరీమ్‌బాష, సురేష్, జలాల్ సాహెబ్,ముడియాల సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ఎర్రగూడురు సర్పంచ్ మంగమ్మబాయి, హరిప్రసాద్, శివశంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో ఉపాధ్యాయుడు మృతి



**కొత్తపల్లి,జూలై 2,ప్రభాతవార్త:** మండల పరిధలోని కొత్తమాడుగుల గ్రామంలోని యం.పి.యు.పి. పాఠశాల ఉపాధ్యాయుడు నాగలక్ష్మయ్య(58) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు రోజులాగే ఆయన పాఠశాలకు వచ్చి విధులు నిర్వర్థించారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఛాతినొప్పితో తీవ్ర అశ్వస్థతకు గురి అయ్యాడు. వెంటనే తోటి ఉపాధ్యాయులు స్థానికుల సహాయంతో ఆత్మకూరు అస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లుగా తెలిపారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు గత ఏడాది 98 డియస్సీలో భాగంగా ఉద్యోగం వచ్చిందని ఇంతలోనే ఇలా జరిగింది. కుటుంబసభ్యులు రోధిస్తున్న అందరిని కలిచివేసింది. ఈ విషయం తెలిఇసిన వెంటనే మండల విద్యాధికారి శ్రీరాములు అస్పత్రికి చేరుకొని మృతదేహాన్ని సంధర్శించి నివాళీలు అర్పించారు.

## దేశ ప్రధాని పిలుపు మేరకు మొక్కలు నాటిన నాయకులు



**నందికొట్కూరు, జూలై 2,ప్రభా తవార్త:** మన్‌కీ బాత్ ప్రోగ్రాంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ తల్లి పేరు మీద ఒక మొక్కని నాటడం భారతీయులందరి సూచించడంతో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరీ, జోనల్ ఇన్‌చార్జీ శివనారాయణ, నంద్యాల కో-ఆర్డినే టర్ ఆదేశాల మేరకు బిజెపి జిల్లా కార్యదర్శి గూడూరు రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నందికొట్కూరులో50వ బూతులో తల్లి పేరు మీద 50 వేప చెట్ల మొక్కలను నాటినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యమంలో శ్రీకాంత్‌రావు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

### :-డ్రిల్లింగ్ పనిచేస్తుండగా జరిగిన ప్రమాదం



**రచ్చుమర్రి(మంత్రాలయం), జూలై 2,ప్రభాతవార్త:** మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన ఓ యువకుడు విద్యుత్ షాక్‌తో బెంగళూరు పట్టణంలో మృతి చెందాడు.వివరాల మేరకు గ్రామానికి చెందిన ఈడిగ ఉరుకుంద కుమారుడు ఈడిగ ఉసేని(22) గతకొద్ది కాలంగా తమ తల్లిదండ్రులతో కలిసి కర్ణాటక రాజధాని అయిన బెంగళూరు పట్టణానికి వలసవెళ్ళి జీవిస్తున్నారు.అయితే సోమవారం తాను డ్రిల్లింగ్ పనిచేస్తుండగా విద్యుత్ వైరు ఎర్త్‌కు తగిలి యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు.వయసుకు వచ్చిన కుమారుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.యువకుడి మృతదేహాన్ని మంగళవారం రచ్చుమర్రి గ్రామానికి తీసుకువచ్చి యువకుడి అంత్యక్రియలు నిర్వహించారు.